అధినేత వస్తున్నారహో..

ఈ నెల 15 నుంచే ఎన్నికల శంఖారావం

- హుస్నాబాద్ గడ్డ నుంచే ప్రచారానికి శ్రీకారం
- మొదటి విడుత పూర్వ జిల్లాలోని ఆరు నియోజకవర్గాల్లో ప్రజా ఆశీర్వాద సభలు
- నామినేషన్ల తర్వాత మిగిలిన నియోజకవర్గాలు
- విజయవంతం కోసం బీఆర్ఎస్ శ్రేణుల సన్నాహాలు
- ప్రచారంలో దూసుకెళ్తున్న గులాబీ అభ్యర్థులు



చిగురుమామిడి: గాగిరెడ్డిపల్లి లో బొట్టు పెట్టే సభకు ఆహ్వానిస్తున్న బీఆర్ఎస్ మహిళా నాయకురాళ్లు ►

కరీంనగర్, అక్టోబర్ 12 (నమస్తే తెలంగాణప్రతినిధి) : బీఆర్ఎస్ అధినేత, ముఖ్యమంత్రి కేసీఆర్ ప్రచార వ్యూహాన్ని ఖరారు చేశారు. అభివృద్ధే అస్త్రంగా ఎన్నికల సమరాంగణంలోకి అడుగు పెట్టబోతున్నారు. తనకు కలిసొచ్చిన పూర్వపు కరీంనగర్ జిల్లా నుంచే మూడోసారి ఎన్నికల ప్రచారానికి శ్రీకారం చుట్టబోతున్నారు. 2014, 2018 అసెంబ్లీ ఎన్నికల్లో హుస్నాబాద్ వేదికగా ప్రచారం ప్రారంభించిన ఆయన, ఈ సారి కూడా ఇక్కడి నుంచే సమరభేరి మోగించబోతున్నారు. ఈ నెల 15న బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థులకు బీ-ఫామ్స్ అందజేసి, అదే రోజు నుంచి శంఖారావాన్ని పూరించనున్నారు. తొలి విడుతగా ఈ నెల 15 నుంచి వచ్చే నెల 9వరకు అంటే 17 రోజుల్లో 42 నియోజకవర్గాలను చుట్టేలా కార్యాచరణ సిద్ధం చేశారు. కాగా, వచ్చే నెల 7లోపు పూర్వ కరీంనగర్ జిల్లాలోని ఆరు నియోజకవర్గాల్లో నిర్వహించే బహిరంగసభలకు హాజరుకానున్నారు. ఈనెల 15న హుస్నాబాద్‌లో తొలి బహిరంగ సభ సాయంత్రం ఐదు గంటలకు, 17న సిరిసిల్ల నియోజకవర్గంలో మధ్యాహ్నం ఒకటి నుంచి రెండు గంటల లోపు, వచ్చేనెల 2న ధర్మపురిలో మూడు గంటలకు, 3న కోరుట్లలో మధ్యాహ్నం 3 నుంచి నాలుగు గంటల మధ్య, 7న మంథని, పెద్దపల్లి నియోజకవర్గాల్లో నిర్వహించే బహిరంగసభల్లో పాల్గొంటారు. మిగిలిన నియోజకవర్గాల్లో నామినేషన్ల ఘట్టం ముగిసిన తర్వాత పాల్గొనే అవకాశముందని బీఆర్ఎస్ నాయకులు చెబుతున్నారు. ఇదిలా ఉండగా.. ఇప్పటికే బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, మంత్రి కేటీఆర్ రామగుండం, పెద్దపల్లి, జగిత్యాల, ధర్మపురి నియోజకవర్గాలు.. మంత్రి హరీశ్‌రావు కోరుట్ల, మానకొండూర్ మండలం ఇల్లంతకుంటలో బహిరంగసభలు నిర్వహించారు. ఆయాచోట్ల సభలు గ్రాండ్ సక్సెస్ కాగా, అదే ఉత్సాహంతో ఇప్పుడు ముఖ్యమంత్రి కేసీఆర్ సభలకు భారీ ఏర్పాట్లు చేస్తున్నారు.

విజయవంతం కోసం సన్నాహాలు

అధినేత కేసీఆర్ ప్రజా ఆశీర్వాద సభలను విజయవంతం చేసేందుకు బీఆర్ఎస్ ప్రజాప్రతినిధులు, నాయకులు ఇప్పటికే రంగంలోకి దిగారు. ఆయా నియోజకవర్గాల్లో సన్నాహక సమావేశాలు నిర్వహిస్తున్నారు. భారీ జన సమీకరణ చేసేందుకు దిశానిర్దేశం చేస్తున్నారు. ఈ నెల 17న సిరిసిల్ల మొదటి బైపాస్ రోడ్డులో సభ నిర్వహించనుండగా, గురువారం బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు తోట ఆగయ్య, నాఫ్‌కాబ్ చైర్మన్ కొండూరి రవీందర్‌రావు, టీటీటీడీసీ చైర్మన్ గూడూరి ప్రవీణ్, స్థానిక నేతలతో కలిసి ఎమ్మెల్సీ రమణ ఏర్పాట్లను పరిశీలించారు. అలాగే వార్డుల వారీగా స్థానిక ప్రజాప్రతినిధులు, నాయకులతో టీటీటీడీసీ చైర్మన్ సమావేశాలు నిర్వహించారు. బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు, పట్టణాధ్యక్షుడు జిందం చక్రపాణితో కలిసి వార్డులోని పర్యటించి, సభను విజయవంతం చేయాలని కోరారు. అదేవిధంగా స్థానిక కౌన్సిలర్లు దార్ల రమణ, దార్ల కీర్తన, దిడ్డి మాధవి ఆధ్వర్యంలో ఇంటింటికీ వెళ్లి బొట్టు పెట్టే సీఎం సభకు రావాలని ఆహ్వానించారు. ఈ నెల 15న హుస్నాబాద్ సభకు రావాలని చిగురుమామిడి మండలంలో ప్రజాప్రతినిధులు, నాయకులు ఇంటింటికీ వెళ్లి కోరారు.

ప్రజాక్షేత్రంలో బీఆర్ఎస్ అభ్యర్థులు

అన్ని పార్టీల కంటే ముందుగానే ఆగస్టు 21న బీఆర్ఎస్ అసెంబ్లీ అభ్యర్థులను ప్రకటించడంతో సదరు అభ్యర్థులు నియోజకవర్గాలను చుట్టివస్తున్నారు. పల్లె, పట్టం అన్న తేడా లేకుండా.. ప్రజలతో మమేకమవుతున్నారు. గడపగడపకూ వెళ్లి గడిచిన తొమ్మిదేళ్లలో తమ నియోజకవర్గాల్లో జరిగిన అభివృద్ధిని వివరిస్తున్నారు. రాబోయే ఐదేళ్లలో ఇంకా ఏమిచేస్తామో చెబుతూ ఆశీర్వదించాలని కోరుతున్నారు. ఇదే సమయంలో ఆయా గ్రామాల ప్రజలు కోరుతున్న పనులను సైతం ఎలా పూర్తి చేస్తారో వివరిస్తున్నారు. వీటితో పాటు నాటి సమైక్య రాష్ట్రంలో జరిగిన అన్యాయం, ఆనాటి కరువు పరిస్థితులు, కరెంటు దుస్థితి, జాడ లేని సంక్షే పథకాల వంటి అంశాలను కండ్లకు కట్టినట్లు వివరిస్తూ, కండ్ల ముందు జరిగిన అభివృద్ధిని చూసి ఓటేయాలని కోరుతున్నారు. దీంతో ప్రజల నుంచి అనుహ్య స్పందన వస్తున్నది. ఒక్క మాటలోచెప్పాలంటే.. చాలాచోట్ల గ్రామాలకు గ్రామాలే స్వచ్ఛందంగా వచ్చి సంపూర్ణ మద్దతును ప్రకటిస్తున్నాయి. పలు కుల సంఘాలు ఏకగ్రీవ తీర్మానం చేస్తున్నాయి.

సిరిసిల్ల టౌన్: 37వ వార్డులో కేసీఆర్ సభను విజయవంతం చేయాలని బొట్టు పెట్టి ఆహ్వానిస్తున్న కౌన్సిలర్ దిడ్డి మాధవి

ప్రతిపక్షాల గందెళ్లో రైళ్లు

ఓవైపు గులాబీ అభ్యర్థులు ప్రజాక్షేత్రంలో దూసుకెళ్తుండడం, మరోవైపు స్వయంగా ముఖ్యమంత్రి బహిరంగ సభల షెడ్యూల్ విడుదల కావడం.. ఇంకోవైపు గ్రామాలు, కుల సంఘాలు బీఆర్ఎస్‌కు మద్దతు తెలుపడం.. బీజేపీ, కాంగ్రెస్‌ను కలవర పెడుతున్నాయి. ఎన్నికల షెడ్యూల్ విడుదలైనా.. నేటికి అభ్యర్థులెవరో..? ఏ నియోజకవర్గం నుంచి ఎవరికి టికెట్ ఇస్తారో..? ఎవరూ పోటీ చేస్తారో..? తెలియని ఆయోమయ పరిస్థితి రెండు పార్టీల్లో నెలకొన్నది. టికెట్ల కోసమే ఢిల్లీ నేతల వద్దకు పదుల సార్లు పరుగులు పెడుతుండే.. ముసుగుదు ఆ పార్టీ రాష్ట్ర నాయకత్వం స్వతంత్ర నిర్ణయాలు తీసుకుంటుందా..? తెలంగాణకు న్యాయం చేస్తుందా..? గతంలో పలుపురు చెప్పినట్టుగా ఇక్కడి నాయకులు ఢిల్లీ నేతలకు గులాంలుగానే ఉంటారా..? మళ్లీ తెలంగాణ ఆస్తిత్వాన్ని తాకట్టు పెడుతారా..? అన్న అనేక సందేహాలు ప్రజల్లో తలెత్తుతున్నాయి. అంతేకాదు, ఇటు కాంగ్రెస్, అటు బీజేపీలోనూ ఇప్పటికే అసంతృప్తులు బయటపడుతుండగా, వివిధ నియోజకవర్గాల్లో టికెట్లు అమ్ముకుంటున్నారని రాష్ట్ర నాయకత్వాలపై సదరు పార్టీ నాయకులే ఆరోపిస్తున్నారు. ఈ నేపథ్యంలోనే అభ్యర్థుల ప్రకటన విషయంలో ఆలస్యం చేస్తున్నారనే విమర్శలు వస్తున్నాయి. మొత్తంగా చూస్తే.. అభ్యర్థుల ఖరారుపై క్లారిటీ ఇవ్వడంలో పూర్తిగా విఫలమవుతున్నాయని ఆ పార్టీల్లోని శ్రేణులే అసహనం వ్యక్తం చేస్తున్నాయి.

ట్రాఫిక్ ఇబ్బందులు తప్పినయ్

మంథని బొక్కలవాగుపై ఒకే వంతెన ఉన్నప్పుడు ఎన్నో ఇబ్బందులు పడ్డాం. ముఖ్యంగా ట్రాఫిక్ సమస్యతో నరకం అనుభవించాం. భారీ వాహనాలు టర్నింగ్ తీసుకునే సమయంలో ఇబ్బందులు ఎదురయ్యేవి. తరచూ రోడ్డు ప్రమాదాలు జరిగేవి. బొక్కలవాగుపై మరో వంతెన నిర్మించడంతో రవాణా కష్టాలు తొలగిపోయాయి. పట్టణం నుంచి బయటికి వచ్చే వాహనాలు ఒక వంతెనపై నుంచి, పట్టణం నుంచి లోపలికి వెళ్లే వాహనాలు మరో వంతెనపై వెళ్తుండటంతో రాకపోకలు సాఫీగా సాగుతున్నాయి. -ఎంనరేశ్, మంథని

బొక్కలవాగుపై ఉన్న రెండు వంతెనలు

మంథనిలోని బొక్కలవాగుపై నిర్మించిన డబుల్ వంతెనతో ఈ ప్రాంత వాసుల ప్రయాణ వెతలు దూరమయ్యాయి. సింగిల్ బ్రిడ్జితో నరకం చూసిన ప్రజలకు ట్రాఫిక్ కష్టాలు తప్పాయి. ఇప్పుడు ఎంచక్కగా రాకపోకలు సాగుతున్నాయి.

డబుల్ వంతెన.. తీరిన వేదన

- బొక్కలవాగుపై బ్రిడ్జి నిర్మాణం
- రవాణాకు మార్గం సుగమం
- ట్రాఫిక్ సమస్యకు పరిష్కారం
- ఆనందంలో పెద్దపల్లి, కాటారం వాసులు

మంథని, అక్టోబర్ 12: పెద్దపల్లి, కాటారం ప్రధాన రహదారి నుంచి మంథనిలోకి రావడానికి, పట్టణం నుంచి కాటారం, పెద్దపల్లికి వెళ్లేందుకు బొక్కలవాగుపై ఉన్న వంతెనను దాటి వెళ్లాలి. అయితే ఒకే వంతెన ఉండడంతో ట్రాఫిక్ సమస్యలు తలెత్తి ప్రయాణికులు చాలా ఇబ్బందులు పడే వారు. భారీ వాహనాల టర్నింగ్ కోసం డ్రైవర్లు సైతం చాలా ఇబ్బందులు పడేవారు. కొన్ని సందర్భాల్లో గంటల తరబడి ట్రాఫిక్ జామ్ కాగా.. మరికొన్ని సందర్భాల్లో రోడ్డు ప్రమాదాలు జరిగేవి. ఈ నేపథ్యంలో అప్పటి ఎమ్మెల్యే, ప్రస్తుత జడ్పీ చైర్మన్ పుట్ట మధూకర్ ప్రత్యామ్నాయంగా మరో వంతెనను నిర్మించాలని సంకల్పించారు. వెంటనే ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లారు. దీంతో సీఎం కేసీఆర్ చొరవతో ప్రభుత్వం ఆర్‌డీఎఫ్ (రూరల్ డెవలప్‌మెంట్)కింద 2016 జూలై నెలలో రూ. 5 కోట్లు మంజూరు చేసింది. వెంటనే పిదుదల చేయగా వెనువెంటనే పనులు ప్రారంభించారు. ఈ దశలో కరోనా విజృంభించడంతో పనులు కొంత ఆలస్యమయ్యాయి. అయినప్పటికీ సాధ్యమైనంత తొందరలో బ్రిడ్జి నిర్మాణాన్ని పూర్తి చేసి అందుబాటులోకి తెచ్చారు. దీంతో పట్టణం నుంచి బయటికి, పాత వంతెన ద్వారా కాటారం-పెద్దపల్లి ప్రధాన రహదారి నుంచి లోపలి వాహనాలు సులువుగా వస్తున్నాయి. నూతన వంతెనతో మంథని పట్టణానికి ముఖద్వారంగా ఉన్న పాత పెట్రోల్ పంపు చౌరస్తాకు మరింత కళ వచ్చింది.

చెక్ పడాల్సిందే..!

- ఉమ్మడి జిల్లాలో 17 చెక్ పోస్టులు
- ప్రతి జిల్లా సరిహద్దుల్లో ఏర్పాటు

ధర్మారం: తనిఖీ చేస్తున్న పోలీసులు

ముత్తారం: వాహనాలు తనిఖీ చేస్తున్న పోలీసులు

రాంనగర్, అక్టోబర్ 12 : ఎన్నికల నిబంధనలు అమల్లోకి వచ్చిన నేపథ్యంలో ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా ఆయా జిల్లాల సరిహద్దుల్లో 17 చెక్‌పోస్టులు ఏర్పాటు చేశారు. ఎలాంటి ఆధారాలూ లేకుండా భారీ మొత్తంలో నగదు కానీ, వస్తువులు కానీ తీసుకెళ్ల రాదని ఆంక్షలు ఉండడంతో వీటిని ఎప్పటికప్పుడు పర్యవేక్షించేందుకు జిల్లాల సరిహద్దుల్లో చెక్‌పోస్టులు ఏర్పాటు చేసి కట్టుదిట్టంగా తనిఖీ చేస్తున్నారు. ప్రతి చెక్‌పోస్టులో ఎస్ఐ స్థాయి అధికారి నేతృత్వంలో సిబ్బందిని నియమించారు. ఎన్నికలు పూర్తయ్యే వరకు నిరంతరం తనిఖీలు నిర్వహించేలా చర్యలు తీసుకుంటున్నారు. కోడ్ అమల్లో ఉన్న నేపథ్యంలో ఎలాంటి ఆధారాలు లేకుండా డబ్బు, వస్తువులు, ఆభరణాలు కానీ తీసుకెళ్లే అవకాశం లేదు. తనిఖీల్లో పట్టుబడితే సరైన ఆధారాలు చూపిస్తే నిర్భ్యంతరంగా వెళ్లిపోవచ్చు, ఆధారాలు లేకపోతే రెవెన్యూ అధికారులకు అప్పగించడంతో పాటు కేసు నమోదు చేసి, ఆదాయపు పన్ను శాఖకు సమాచారం అందిస్తారు. కోడ్ ముగిసేంత వరకు నిబంధనలు పాటించక పోతే ఎంతటి వారైనా చెక్ పడాల్సిందే.

జిల్లాల వారీగా చెక్‌పోస్టులు

- కరీంనగర్ కమిషనరేట్‌లో పెద్దపల్లి వెళ్లే రహదారిలో మొద్దుంపూర్ వద్ద, మంథెర్యాలకు వెళ్లే దారిలో చొప్పదండి వద్ద, హైదరాబాద్ రూట్‌లో గుండ్లపల్లి వద్ద, వరంగల్ దారిలో హుజూరాబాద్, ములుగు రహదారిలో జమ్మికుంట శివారులో చెక్ పోస్టులు ఏర్పాటు చేశారు.
- జగిత్యాల జిల్లా నిజామాబాద్ దారిలో గండి హనుమాన్ చౌరస్తా, కరీంనగర్ రహదారిలో దొంగలమర్రి వద్ద, రాయపట్నం వద్ద ఏర్పాటు చేశారు.
- పెద్దపల్లి జిల్లాలో మంథని మండలం ఎగ్లాస్‌పూర్, రామగుండం కోల్‌బెల్ట్ ఏరియాలో, సుల్తానాబాద్ మండలంలోని దుబ్బపల్లి వద్ద, ఓదెల మండలం గుంపుల వద్ద చెక్‌పోస్టులు ఏర్పాటు చేశారు.
- సిరిసిల్ల జిల్లాలో సిద్దిపేట వెళ్లే దారిలో జిల్లెల్ల వద్ద, కామారెడ్డి దారిలో గంభీరావుపేట వద్ద, ముస్తాబాద్ మండలం బందనకల్ వద్ద, బోయినపల్లి మండలం సర్సింగాపూర్, వేములవాడ రూరల్ మండలం ఫాజుల్‌నగర్ వద్ద చెక్‌పోస్టులు ఏర్పాటు చేశారు.

అల్లరి

ALLARI

చెప్పుకోండి

1. 'భువన విజయం' ఎవరి ఆస్థానం?
2. సౌరవ్యవస్థలో ఆస్టరాయిడ్లు ఏయే గ్రహాల మధ్య ఉన్నాయి?
3. ఇత్తడి.. ఏయే లోహాల సమ్మేళనం?

హ్రీంకండి

_at _lbow

బొమ్మల ఆధారంగా ఖాళీలను పూరించండి.

కింది పదంలోని అక్షరాల సాయంతో ఎన్ని కొత్త పదాలను సృష్టించగలరో చూడండి.

Everybody

Ex : Body



కష్టాకు రెప్పలు ఉన్నట్టే.. పనికి విశ్రాంతి ఉండాలి.

• రవీంద్రనాథ్ ఠాగూర్



ఇంగ్లిష్ ట్విస్టర్స్

Cooks cook cupcakes quickly.

ధర్మారం చిన్నచూపు

ధర్మారం గ్రామంలో ఈశ్వరప్ప అనే పెద్ద రైతు ఉండేవాడు. తన భూమిలో మంచి దిగుబడిని ఇచ్చే పంటను పండించే వాడు. గ్రామంలో తెలివైన రైతుగా గుర్తింపు తెచ్చుకున్నాడు. దాంతో అతనిలో గర్వం పెరిగిపోయింది. తనకంటే ఎక్కువ దిగుబడి సాధించడం ఎవరితరమూ కాదని ప్రగల్భాలు పలికేవాడు. మిగతా రైతులను చిన్నచూపు చూసేవాడు. అంతేకాదు, తోటి రైతులు ఎవరైనా సహాయం కోసం తన దగ్గరికి వస్తే.. వారిని సూటిపోటి మాటలతో బాధించే వాడు. అంతేకాకుండా చెరువు నుంచి వచ్చే నీటిని ఇతరుల పొలాల్లోకి వెళ్లకుండా చేసేవాడు. ఇలా ఉండగా.. ఈశ్వరప్ప ఒకరోజు అర్ధరాత్రి తన పొలం దగ్గర కాపలా ఉన్నాడు. ఆ సమయంలో అతణ్ని ఓ తాచుపాము కాటేసింది. కాసేపట్లోనే నోటి నుంచి నురుగులు కక్కుకుంటూ కిందపడి పోయాడు. అదే సమయంలో అక్కడికి వచ్చిన పక్కపొలం రైతు జరిగినదంతా గమనించాడు. కేకవేసి ఇంకొంతమంది రైతులను పిలిచాడు. అంతా కలిసి హుటాహుటిన ఈశ్వరప్పను దగ్గర్లోని దవాఖానకు తీసుకెళ్లారు. వైద్యులు చికిత్స అందించారు. సరైన సమయంలో తీసుకొచ్చారనీ, ప్రాణాపాయం ఏమీ లేదని చెప్పారు. స్పృహలోకి వచ్చిన ఈశ్వరప్ప.. తనను కాపాడిన రైతులకు కృతజ్ఞతలు చెప్పాడు. ''మీరు చిన్నరైతులని మిమ్మల్ని ఈసడించుకున్నాను. అవేవీ మనసులో పెట్టుకోకుండా నాకు ప్రాణభిక్ష పెట్టారు. ఈ మేలు ఎప్పటికీ మరువలేను!'' అంటూ వారికి చేతులెత్తి నమస్కరించాడు. అప్పటి నుంచి ఈశ్వరప్ప ఊరివాళ్లందరికీ కలిసి మెలిసి ఉండసాగాడు. వ్యవసాయంలో రైతులకు తగిన సలహాలు ఇవ్వసాగాడు.

నీతి: ఎంత గొప్పవారు అయినా.. గర్వం పనికిరాదు.

• యాదవరం చంద్రకాంత్ గౌడ్

ఒకచేయండి

కింది బొమ్మలను వాటి సరైన నీడలతో జతచేయండి



పిల్లలూ! మీరు గీసిన బొమ్మలు, రాసిన కథలు, జోక్స్ మాకు పంపండి. బాగుంటే ప్రచురిస్తాం. మా చిరునామా: zindagi@ntnews.com

రైమ్ టైమ్

Hot cross buns!
Hot cross buns!
One a penny,
two a penny.
Hot cross buns!
If you have no
daughters,
Give them to
your sons!
One a penny,
two a penny.
Hot cross buns!



చిత్రం: జి. అరుణ్, 7వ తరగతి, విద్యా శ్రీ స్కూల్, జగిత్యాల